**ఆగస్టు 07, 2018**

**నేషనల్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, బహ్రాయిచ్, ఉత్తర్ ప్రదేశ్ - జరిమానా విధింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1)(c) లోని అధికారాలను వినియోగించుకొని, HTM/AFS/HFT విభాగాల్లో పెట్టుబడుల వర్గీకరణ, సమకాలీన ఆడిట్ నిర్వహణ, ఇంటర్ బ్యాంక్ స్థూల ఎక్స్పోజర్ మరియు కౌంటర్ పార్టీ పరిమితిపై ప్రూడెన్షియల్ నిబంధనలు పాటించడం మరియు 'మీ ఖాతాదారుని తెలుసుకోండి' విషయాల్లో, భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క నిర్దేశాలు/సూచనలు/మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, ది నేషనల్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్ – బహ్రాయిచ్ - ఉత్తర్ ప్రదేశ్ పై, భారతీయ రిజర్వు బ్యాంకు ₹ 2,50,000/-(రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వు బ్యాంకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖితపూర్వక సమాధానాన్ని సమర్పించింది. కేసులోని వాస్తవాలను మరియు బ్యాంక్ ప్రత్యుత్తరం పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘన వాస్తవమని మరియు జరీమానా విధించదగినదిగా భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన సంఖ్య : 2018-2019/339**